# నీతో జర మాట్లాడాల





Neetho Zara Maatlaadala

నందిని కొక్కెర

# NEETHO ZARA MAATLAADALA

NANDINI KOKKERA
MZC III Year
School of Emerging Writers
TSWRDC, Nizamabad.

| | | |
|---|---|---|
| Book Title | : | NEETHO ZARA MAATLAADALA |
| Author | : | Nandini Kokkera |
| Chief Editor | : | Dr. Sandhya Deepthi. K |
| Editors | : | Renuka Eedolla, Sada Panga |
| First Published | : | 2021 |
| Printed by | : | RK Digitals, Nizamabad |

The 100 A.M. Project
School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 98495 47239



Nandini Kokkera hails from Banswada, Kamareddy district. She completed her 10th grade and intermediate at TSWREIS, Borlam and currently pursuing BSC (MBZC) final year at TSWRDCW, Nizamabad. Her parents Sailu Kokkera and Chinnamma Kokkera are the foremost inspirations for Nandini who constantly shower their encouragement towards anything that is creative. Nandini not only pens poetry but is also passionate about dancing, acting and singing.

"When I am idle, my mind automatically plans to create innovative things. My brain always works, it thinks, it plans. And my heart feels whatever I think and I would eventually put together the thoughts of my mind and heart on paper" says the young poet, Nandini. Her current work, *Neetho Zara Maatlaadala* sensitises the reader's imagination through the peaks and valleys of a teen's heart. The outspoken spirit of the poet echoing more louder in the everyday Telangana dialect is exceptional. The work takes back the reader to one's youthful times when comfort was sought amidst life's melancholy.

*- About the Author*

CHIEF EDITOR:
Dr. Sandhya Deepthi. K

EDITORS:
Renuka Eedolla
Sada Panga

## Editor's Acknowledgements

I wish to express my sincere gratitude to Dr. RS Praveen Kumar, IPS Retd., former Secretary, TSWREIS, for his unwavering support towards establishing a literary ecosystem in the colleges through book publishing. I am very excited to edit and be a part of *Neetho Zara Maatlaadala* that wonderfully unfolds the local Telangana accent, bringing a very special feel to the work which brought a special look to the book. My sincere thanks to Dr. Sandhya Deepthi madam for standing beside many students, helping them turn their dreams into reality.

Sada Panga
Author of *Anaganaga Oka Bhavam,*
B.A. II year,
TSWRDC, Nizamabad

Offering my sincere thanks to Mr. Gandla Ranjith Kumar, Omkar Concept Creators, Nizamabad for patiently engaging in type setting and designing process and Mr. Ch. Ravi Prasad, RK Digitals, Nizamabad for offering timely help in bringing out the printed version of the book. My deep gratitude to Dr. K. Tabassum, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank Dr. Pavani Ayinampudi, OSD, for extending her support towards the smooth execution of the reading and writing programmes. My sincere thanks to Dr. Praveen Mamidala, Joint Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects. I am much pleased to thank Sri. D. Ronald Rose, Secretary, TSWREIS, as we look forward to create an extensive literary exchange among students. I specially thank Dr. RS Praveen Kumar Sir for initiating and approving the 100 A.M. project and establishing School of Emerging Writers at TSWRDC, Nizamabad; for being a driving force in shaping and building a generation of thinkers.

Dr. Sandhya Deepthi .K
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

# విషయ సూచిక


| క్రసం | విషయము | పేజీ నెం. |
|---|---|---|
| 1. | నిన్నెట్లా ప్రేమిస్తున్ననో తెల్సా? | 01 |
| 2. | శానా మంచిదయింది ! | 02 |
| 3. | నా మనసే మాట్లాడితే ! | 03 |
| 4. | గిదెసొంటి న్యాయం? | 04 |
| 5. | జవాబ్ జెప్పలేవా? | 05 |
| 6. | ఇత్తం లేనియి | 06 |
| 7. | నువ్‌లేని నేను | 07 |
| 8. | నా పెండ్లి పిల్ల | 08 |
| 9. | ఏం ఎరుక? | 09 |
| 10. | యాది లేకుంట | 10 |
| 11. | తిరిగి రానిది | 11 |
| 12. | కర్గదేంది?మన్సు | 12 |
| 13. | ఉండలేనమ్మో | 13 |
| 14. | యాడ జూశ్నా నువ్వే | 14 |
| 15. | నీ రూపం | 15 |
| 16. | ఒంటర్నై | 16 |
| 17. | నా లక్ష్యమా | 17 |
| 18. | ఆడ విల్లననా? | 18 |
| 19. | నీ కొంగెంబడి పిల్లనై | 19 |
| 20. | ఓ చేజిక్కని సుక్క | 20 |
| 21. | అనుకోలె ! | 21 |
| 22. | చీకటి | 22 |
| 23. | పడి లేశ్న నా మనస్సు | 23 |
| 24. | మరువలేక | 24 |
| 25. | నువ్వే | 25 |
| 26. | మాయమాటలు | 26 |
| 27. | తెల్వదిగదా | 27 |
| 28. | ప్రేమ ముచ్చట | 28 |
| 29. | నా తాళంశెవి | 29 |
| 30. | నీతో సెప్పేదెపుడు | 30 |
| 31. | తొడ్మెలేని పువ్వసొంటిది | 31 |
| 32. | మూగవోయింది మనస్సు | 32 |
| 33. | ఆశతో నేను | 33 |
| 34. | నిండా నువ్వే | 34 |
| 35. | పరదాలు తెర్శినయ్ | 35 |
| 36. | నన్ను బతికిత్తున్నయ్ | 36 |
| 37. | నా పోరి | 37 |
| 38. | ఇడుత్తలేనే | 38 |
| 39. | పెనిమిటి | 39 |
| 40. | నువ్ నేను | 40 |
| 41. | నువ్వేనని | 41 |
| 42. | నీ దోస్తాని నాకొక తీపి గుర్తు | 42 |
| 43. | గర్వం | 43 |
| 44. | తెల్వదిగదా | 44 |
| 45. | ఇదేం గోస పిల్లా | 45 |
| 46. | ఎంతపని జేస్తివే | 46 |
| 47. | ఇంకోపాణం | 47 |
| 48. | ఎదురుసూపులు | 48 |
| 49. | జన్మలసంది | 49 |
| 50. | చీడపురుగులెక్క | 50 |
| 51. | నాకిస్మత్ | 51 |
| 52. | ఏంటికంటవ్ | 52 |
| 53. | మార్చేశ్నవ్ | 53 |
| 54. | మారలే! | 54 |
| 55. | నువ్వే | 55 |
| 56. | మాయలవడి | 56 |
| 57. | నన్నిడ్శి | 57 |
| 58. | నొప్పి | 58 |
| 59. | తప్పు-ఒప్పు | 59 |
| 60. | ప్రేమ లేఖ | 60 |
| 61. | కట్టి పడేశ్నవ్ | 61 |
| 62. | మంచనేడో మన్సును | 62 |
| 63. | కొందరు ఆనల తడ్తరు | 63 |
| 64. | కండ్లు దెరిస్తే ప్రపంచం | 64 |
| 65. | నామీదాలిన శీకటి | 65 |
| 66. | శీకటిని కరిగిచ్చి | 66 |
| 67. | శెట్టునుండి రాలివడ్డ ఆకులెక్క | 67 |
| 68. | శెరువుల నా అంతరంగం | 68 |
| 69. | పుట్టంగనే కండ్లలీల్లు | 69 |
| 70. | యెత్తుల ఎగిరేటి గాలి | 70 |
| 71. | కీస్‌రాయి సప్పుడుకు | 71 |
| 72. | ఆకాశం కింద | 72 |
| 73. | బత్కుదార్ల కొనకు | 73 |
| 74. | వేదికసొంటి భూమ్మీద | 74 |
| 75. | నేను సెరువులవడ్డ | 75 |
| 76. | నా సోచాయించుడు | 76 |
| 77. | ఆమేశే గంతులల్ల | 77 |
| 78. | భగభగ మండే సూర్యుడు | 78 |
| 79. | ఎలుగత్తుంటే | 79 |
| 80. | నల్లటి నా హృదయంల | 80 |
| 81. | నీ సొత్తే | 81 |
| 82. | నీ కోపం | 82 |
| 83. | శెప్పగల్గుతవా | 83 |
| 84. | కండ్లలీల్ల సుడులు | 84 |
| 85. | నన్ను మన్నించే | 85 |
| 86. | అంకరబుద్ధి | 86 |
| 87. | అస్సలనుకోలే | 87 |
| 88. | చిట్టితల్లీ | 88 |
| 89. | నీతోటి ఉండబుద్దైతుంది | 89 |
| 90. | నువ్‌లేని నా జిందగీ ఎట్లుంటదో తెల్సా? | 90 |
| 91. | నేనోళ్ళు? | 91 |
| 92. | ఆనవడంగ ఏడ్శేటి | 92 |
| 93. | అసల్ నేనోళ్ళను? | 93 |
| 94. | రా అవ్వ | 94 |
| 95. | ఏంది పిల్లా గిది? | 95 |
| 96. | యాడున్నవోయ్ | 96 |
| 97. | ఓ ప్రేమా | 97 |
| 98. | మల్లస్తది | 98 |
| 99. | వాస్తవం | 99 |
| 100. | యేది శాశ్వతం? | 100 |

# కవిత్వం నా ప్రయాణం

సంవత్సరం నుంచి రాస్తున్న ఈ కవితలన్నీ నా కళ్ళముంగట జరిగేటియి. అన్నీ చూస్తూ దాని గురించే ఆలోచించేదాన్ని. సామాజిక అంశాలకు తొందరగా స్పందించే తత్వం నాది. అందుకే కవిత్వాలు అంటే తెలుగులోనే కాకుండా, మన తెలంగాణ యాసను కూడా నా కవిత్వాల్లో చూపించే ఆలోచనతో రాసినదే "నీతో జర మాట్లాడాల".

అయితే ఈ కవితా సంపుటికి రూపాన్నిచ్చింది మాత్రం మా ఇంగ్లీష్ లెక్చరర్ డా॥ సంధ్యాదీప్తి గారు. మేడం మంచి సంకల్పంతో విద్యార్థుల్లో ఉన్న కవులందరినీ వెలికి తీస్తున్నారు. అందులో నేనూ ఒక వ్యక్తిని. నా కవిత్వంలో కొందరి బాధలను, నా ఊహలను కలబోశాను. కాలంతో పాటు జరిగే మార్పులను అందులోని వాస్తవాలను అందరికీ తెలియజెప్పడమే ఈ సంపుటియొక్క ముఖ్య ఉద్దేశ్యం.

నా యొక్క ఆశకి రూపం ఇచ్చిన సంధ్యాదీప్తి మేడం గారికి నా జీవితమంతా రుణపడి ఉంటాను. "మన కండ్ల ముంగట మస్తు జరుగుతయ్ అందరూ సూశేటోల్లే కని ఓల్లాపుతరు?"ఈ ప్రశ్నకి ఈ నా సంపుటి చిరు సమాధానం.

**-నందిని కొక్కెర**



# నిన్నెట్లా ప్రేమిస్తున్ననో తెల్సా?



నీతిగా ప్రేమిస్తున్నా

తేనెలెక్క తియ్యగా ప్రేమిస్తున్నా

నా శిన్నప్పటి నమ్మకతోటి ప్రేమిస్తున్నా

పిచ్చిగా నిన్ ప్రేమిస్తున్నా

నా ఊపిరితోటి నిన్ ప్రేమిస్తున్నా

నా కన్నీటితోటి నిన్ ప్రేమిస్తున్నా

నా జిందగీ మొత్తం నిన్ ప్రేమిస్తూనే ఉంటా

నేన్ బతికుండగనే నిన్నిన్ని తీర్లు ప్రేమిస్తున్నా

నేన్నా జీవిడ్శినంక గుడ నిన్ ప్రేమిస్తనే ఉంటా!



# శానా మంచిదయింది !

మనం తినే తిండికి
నడిసే రోడ్డుకు
ఏశే అడుగులకు
తాగే లీల్లకు
కులం మతం అని లొల్లి లేనిది చాన మంచిదైంది
లేకపోతే లోకం ఎట్లుండేదో?





# నా మనసే మాట్లాడితే !

ఓ పిల్లా!
నా మనసుకు మాటలత్తే
నా మన్సు పల్కే మొదటి పదం
సంధ్యామారుతం కన్నా సక్కనైన నిన్‌నేను
నా సావుదాకా ప్రేమిస్తానని!





# గిదెసొంటి న్యాయం?

అవ్వ కష్టపడి తొమ్మిమ్నెల్లు మోసి కంటది
గని అయ్యంటనే మనకు పాణం
ఏంటికంటే మనమీ లోకంలోకి రాంగనే
మనల్ని నవ్వించేడ్డి మన మంచీశెడ్డలను
జూసుకునేది అయ్యేనే
అవ్వయ్యల తరవాతనే అయ్యలెక్క మనల్ని
జూసుకునేటోల్లు అన్ననే గని
అన్నసోంటేల్లే కామంతోటి కండ్లు
మూస్కవొయి మన గొంతుకోస్తుండ్రు



# జవాబ్ జెప్పలేవా?

ఎందుకని నీ మూగ పోరాటం?
నీ ముఖం శానా సక్కగుంది
నీ నవ్వు నన్ను మనిశిని జేశింది
అవును
నువ్ నా గుండెకు గాయంజేశ్నవ్
నీ ప్రేమకోసం ఒక గుండె రెండు కండ్లు
కాయలు కాశెటట్లు ఎదుర్జూస్తున్నా
నీ మూగీభాష ఇడ్సవెట్టి నాకు సమ్దానం జెప్పు
నీ మూగదనం నాకు బాధల గుండంల ముంచెత్తుతుంది





# ఇత్నం లేనియి

ఇత్నాలు లేకుంట పెరిగేటియి?
ప్రేమ, పగ, కుళ్ళు, బాధ







# నువ్‌లేని నేను

నా మన్నుకు దగ్గరైన నువ్విపుడు కనీసం
నా ముంగిట గుడ లేకపోతివి
ఏం జెయ్యాల్నోగూడ అర్థమైతలే
ఏంటికంటే నువ్ లేని గీ కాలం గుడ
సోచాయించలేకపోతున్నా





# నా పెండ్లి పిల్ల

ఓ బుజ్జి
బంగారం, ఎండి లెక్క నువ్వుంటవు
నా పాణంకు సల్లదనం నువ్వు
ఎంత బల్గమున్నా నా పాణమంత నిమిద్నే

జర జల్దిరా పిల్ల
యాడున్నవో గని
పందిరి కింద మన లగ్గం జరగాలే
ఎంటికో తెల్వది గని తాపతాపకు
నువ్వే యాదికొస్తున్నవ్
పేమ మొగ్గయితున్నది నాకు నీమిద
ఓ పిల్లా
నువ్వే నా జన్మకు పెద్ద ఇనాం గావాల
నీ బంగారు పెయికి సారెగట్టుకుంటే
సూడబుద్దయితంది గని

బొగ్గులాగున్న నన్ను జూసి నువ్
మెచ్చుతావో లేదో నా విదెట్లుందో
అంతా! దేవుడి శిత్తం

# ఏం ఎరుక?

మండే మంటకేం ఎరుక
పరాయి పెయికి పరేషాను జేస్తదని
కాలే అగ్గికేం ఎరుక?
మనకు తొవ్వను జూపిస్తదని
గట్లనే మనకు గూడ ఏం ఎరుక?
నా అనుకున్నోల్లే మనకు కీడుజేస్తరని!





# యాది లేకుంట

ఓళ్ళకయినా యాది లేకుంట పుడ్తది
పాణమున్నదాక మనతోనే ఉంటది





# తిరిగి రానిది

నేను నిన్ను పాణంగా పేమించిన ప్రేమ
రాయిలా నువ్ నామీదికి ఇశిరిగొట్టిన మాటలు
యెప్పటికీ తిరిగి రాలేవు





# మన్సు కర్గదేంది?

ఏందో ఎవల్కి జెప్పుకోవల్నో నా గోస?
ఓ అందమైన పోరీని జూశ్న
సూడసక్కని మొఖమామెది తెల్లగా
మంచు లెక్క సల్లని మన్సు ఆమెది
ఆమెన్ జూశ్న నా మనస్సు ఎగిరి దుంకింది
సూర్యుడి లెక్క నేనెప్పుడు
ఆమె మనసును కరిగిత్తనే ఉంట
నా ప్రేమ భావాలతో గని
ఒక్కసారైనా ఆమె మన్సు కర్గదేంది?





# ఉండలేనమ్మా

నేను పుట్టే ముందు నీ గుండెనిండ
యెంత బాదున్నా భరించినవ్
నీ గుండె నిండా ప్రేమగా నన్ను ప్రేమించినవ్
అట్లాంటి గుండెకేదైనా అయితే
నేనెట్లుంటా అమ్మా?





# యాడ జూశ్నా నువ్వే

కొండలల్ల కోనలల్ల
వాగులల్ల వంకలల్ల
ఎండలల్ల వానలల్ల
వెలుగుల చీకటిల
సర్గంల నర్కంల
ఏడజూసినా నువ్వే
నీ ముఖమే నీ రూపమే
నన్ను నేను మర్శిపోయేటట్లు జేస్తున్నయి





# నీ రూపం

నువ్ నాతోటి లేకున్నా
నీ గొంతు నేనింటున్నా
గాలితోటి నేనిన్ను తాక్తున్న
నువ్ నాకు గుట్టలన్
పుట్టలన్ దాటి దూరంగా ఉన్న
నేన్ నిన్ను జూస్తనే ఉన్న
ఎట్లంటవా?
నీ రూపం నా గుండెలజెక్కినా!





# ఒంటరై

నాకు ధైర్నం లేదు
నాకు రూపం లేదు
యేంటికంటే గిప్పుడు
నువ్ నా పక్కకు లేవమ్మా





# నా లక్ష్యమా

నేన్ ఆలోచించే నా ఆలోచనవు నువ్
నేను బుగుల్వడే భయం నువ్
నేను సంతోష వడే నా సంతోషం నువ్
నే బాధవడే నా బాధవ్ నువ్
ఏంటికంటే నువ్ నా లక్ష్యానివి





# ఆడ విల్లననా?

అమ్మా నన్నెందుగ్గన్నరు అసలు?
నేను మీకు ఏం పాపం జేశ్న
నన్నిట్ల పడేశిన్రు
ఎన్కాముంగట ఉంది మీరే గదా
ఇంకోళ్ళున్నరు?
ఓ నేను ఆడ్విల్లన్ గదా మర్శిపోయిన!

# నీ కొంగెంబడి పిల్లనై

నా బతుక్కు అర్థం నువ్
నా లక్ష్యంకు తొవ్వనువ్
నా ఆనందానికి కార్నం నువ్
నేనని జెప్తున్నా అంటే అర్థం నువ్
అవ్వా నువ్ లేకుంటే నేనెట్లుంట
నీతోటి నేన్ నర్కంలైనా ఉండేతందుకు సిద్దంగని
నువ్ లేకుంట ఉండుడంటే ఇలువలేదిగ





# ఓ చేజిక్కని సుక్క

ఓ దొర్‌సానీ
మొగులంత లోకంల సందమామ నువ్
యేదో మూలకు నిన్ జూస్కుంట
మురిశిపోతున్న
నిన్నందుకోవాలని
తండ్లాడుతున్న గనీ
అందుకోలేకవోతున్న యెందుకంటే
నువ్వోళ్ళకందని సుక్కవి



# అనుకోలే !

ఓ పిల్లా
నర్కమంటే ఏందో
బతికుండంగనే సూస్తననుకోలే





# చీకటి

నువ్ నాకోసం వడ్డ తండ్లాట
నువ్ నాకోసం ఓర్సుకున్న బాధ
నువ్ నాకోసం వడ్డ తిప్పలు
నువ్ నాకోసం గిన్నిజేశ్నవ్
ఇగలెవ్వని తెల్వంగనే
నా బతుకుల మిగిలింది
ఒక్కటే పిల్లా చీకటి





# పడి లేశ్న నా మనస్సు

మర్శిపోని కలవ్ నువ్
మర్వలేని గురుతువ్ నువ్
ఎగిశివడ్డ అలవ్ నువ్
పడిలేశిన కెరటం నువ్
గసొంటి నిన్ నేను ఎట్ల మరుస్త?





# మరువలేక

అవ్వలెక్క లాలించినవ్
దేవున్లెక్క వరమిచ్చినవ్)
గురువులెక్క అన్నీ జెప్పినవ్
గందుకే నిన్ను ఇడ్వలేకపోతున్న





# నువ్వే

నువ్ నా ప్రాణం
నువ్ నా జిందగీ
నువ్ నా సంతోషం
నువ్ నా కోరిక
నువ్ నా రేపటి కల
అని అనుకున్న
నువ్వే ఇగలేవు





# మాయమాటలు

నాలో పారే నెత్తురు
నేను పీల్చే ఈ గాలి
నేను ఎదురుజూసే ఆశ నువ్వే
నువ్ లేకుంటే నేనెట్లుంట
నా యాదిలుంది నువ్
నువ్వే అంటివి గద పిల్లా
మరి నీ మన్సులో నాకు
ఇచ్చిన జాగ గిదేనా
నన్నొక్కడ్నే ఇడ్సివెట్టి పోయ్నవ్







# ప్రేమ ముచ్చట

నువ్ అలరించేటి అందానివి
నువ్ అలుముకునే కోరికవి
నువ్ ఆశలు రేపే రేయివి
నా నిద్రకు మెలుకువ నీ సోకు
నా కండ్లకు ఎలుగు నీ రూపు
గిదే నా గుండెలకేలి జారిన ప్రేమ ముచ్చట





# నా తాళంశెయి

మన నడ్క తాళంశెయి అసొంటిది
దాన్ని ఎప్పటికీ ఒకటేలెక్క
ఉండేటట్లు సూసుకోవాలే
అంతేగని వేరేటోళ్ళు
శేతులవెడ్తా అంటే ఎట్లా?





# నీతో సెప్పేదెపుడు

నా పాటల పల్లవి నువ్
నా ఎదల సప్పుడు నువ్
నాలో పలికేటి తొలి వేణువు నువ్
నీ ప్రేమలో కళశాన్ని నేనని
నీకు సెప్పేదెపుడు?





# తొడ్మెలేని పువ్వసొంటిది

తొడ్మెలేని పువ్వసొంటిది
మానవత్వం లేని మనిషికి బతుకులేదు





# మూగవోయింది మనస్సు

ఓ నెరజాన
మన్సులు గల్సి ఉయ్యాలుగుతుండగ
మశిలాంటి సీకటిలో జాబిల్లి లెక్క
నువ్ ఎదుర్వడ్డపుడు అట్ల నిన్
జూస్తూ మూగవోయింది నా మనస్సు





# ఆశతో నేను

పగిలిన ఆకాశం నువ్వైతే
జారిన జాబిలి నువ్వైతే
నిన్ అందుకోవాలని ఆశతో జూస్తున్న
భూమిని నేను!





# నిండా నువ్వే

సింగారమనే సొగసుతో
వయ్యారమనే కులుకుతో
ఆనందమనే రంగుతో
నాలో నిండిపొయ్‌నవ్





# పరదాలు తెర్శినయ్

ముడ్తే గుచ్చే నీ గులాబి పెయ్యి
తాకితే కమిలిపొయ్యే చెంపలు
నవ్వుతో పడేశే సోయగాలు
యెర ఏశి గుంజే నీ కండ్లు
నాలో మన్సు పరదాలు తెర్శినయ్





# నన్ను బతికిత్తున్నయ్

పాలవెల్లి లెక్కజూసే నీ సూపులు
మండుటెండల గుడ మంచు జల్లైనాది
సల్లగాలితో తాకే నీ ఊసులు
నువ్ నన్ను ఇడిషివెట్టినా
గవి నన్ను బతికిత్తున్నయ్





# నా పోరి

అరే మామ
మల్లెపూల కన్నా
మంచుయెన్నెల కన్నా
నా పోరి మన్సు తెల్లన





# ఇడుత్తలేనే

నీ అందమైన కండ్లు అందరిట్లా
మంచిని లెంకుతయ్
నీ పెదవులు దయతో మాట్లాడ్తయ్
గందుకే నిను ఇడుస్తలేను





# పెనిమిటి

ఓ పెనిమిటి
నీకోసం నా కండ్లు ఎతుకుతున్నయ్
నా పెదులు నీ పేరునే పలుకుతున్నయ్
నా సేతులు నిన్నలుముకోవాలని సూస్తున్నయ్
ఎందుకో ఎరుకేనా
ఏదోకనాడు నువ్ నాకోసమస్తవని





# నువ్ నేను

చిక్కకు చిత్తు బొత్తు రెండుంటయ్
గట్లనే నువ్ చిత్తు నేను బొత్తు





# నువ్వేనని

నీనవ్వెనుక యెపుడు నేనుండాలనుకుంట
యేంటికంటే నేనేంజెప్పాలే
నేనవ్వేటి ఈ నవ్వు అర్ధం నువ్వేనని





# నీ దోస్తాని నాకొక తీపి గుర్తు

నీ దోస్తాని నాకొక తీపి గుర్తు
గంతేగనీ అవసరం తీరాలనేంగాదు





# గర్వం

నీ పెయికి సుట్టుకున్న
నీ ఒళ్ళైకు ఎంత గర్వమో
నిన్ ప్రేమించి నీ పక్కనున్న
నాకు అంతే గర్వం







# ఇదేం గోస పిల్లా

నా పిడికెడంత గుండెల్లో
ముళ్లు గుచ్చి నన్ను బాదలిడ్సవెట్టినవ్ నువ్
సక్కగ ఎల్లిపోయినవేంది పిల్లా
ఏ తప్పు ఎరగని నాకు
ఇదేం గోస పిల్లా?





# ఎంతపని జేస్తివే

నీ ముషి ముషి నవ్వులు
నా ఆకిట్ల ముగ్గులు
నీ కండ్లు అవ్విటికి రంగులద్దినయ్
అవ్విట్ని సూసుకుంట
నన్ను నేన్ మర్శిపోయేటట్లుజేష్నవ్





# ఇంకోపాణం

నీ గురించి నువ్ బతుకుతున్నవంటే
నీకంటూ ఒక లక్ష్యం ఉందని అర్థం
అదే ఇంకొకల్ల గురించి బతుకున్నవంటే
ఆడ నీగురించి ఇంకో పాణమెదురు
జూస్తున్నదని అర్థం





# ఎదురుసూపులు

కథనసీమకు కాళ్ళు దువ్విన గడుసుపిల్లోడా
నీ ప్రేమకోసం తన్లాడే గీ రాణికోసం నువ్
రెక్కల గుర్రం మీదెప్పుడు వస్తవని జూస్తున్న





# జన్మలసంది

చిగురు తారలెచ్చంగా ఒదిగిన వయ్యారివి
నీకోసం జన్మలసంది ఎదురుజూస్తున్న
నీకోసం గంటలు నిమిషాలు
సంవత్సరాలు గాదు
యుగాలు వరకు ఎదురు చూస్త పిల్లా





# చీడపురుగులెక్క

ఓ మందగామినీ
నిన్నుజూస్తూ నా మనస్సుతో నేను
మాట్లాడుకుంటున్న
నీ కంటిసూపు నన్ను తగిలితే
నా మనసుతో నేన్ గుసగుసలాడుతున్న
నిన్ సూస్తూ నాలో నేన్ అతలాకుతలమయితూ
గులాపువ్వసుంటి నీ యెనుక
చీడపురుగునైతినే!





# నాకిస్మత్

దొండపండసోంటి పెదులు నియ్యి
మల్లెపువొసొంటి మనస్సునీది
మల్లెతీగసొంటి వయ్యారం నీది
గానీ నిన్నువొందె కిస్మతంతా నాది





# ఏంటికంటవ్

నాకు సానా కట్టమైన పని
ఏందో ఎరుకేనా
నిన్ను యాదిజేసుకోకుండా
ఉండలేకపోవుడు
ఏంటికంటవ్?





# మార్చేశ్నవ్

ఓయ్ నీకో మాట జెప్పాలా
ఎప్పుడు నా గుండె కొట్టుకునేది నీ పేరే
పొద్దంతా ఒక్కసారి మాత్రమే
నాకు నా పేరు యాదికొస్తది





# నువ్వే

కిలకిల వాడే పిట్టల గానం నువ్వే
నా మౌనం నువ్వే
మిలమిల మెరిసే సుక్కలు నువ్వే
సక్కని అందం నువ్వే





# మాయలవడి

ప్రేమనే మాయలవడ్డవ్
ప్రేమనే గూడు నీ గుండెలో కట్టినవ్
గానీ గదే ప్రేమగా జూసుకునే
మా ప్రేమ గూడును ఏంటికి
గూలగొట్టినవ్ తల్లీ





# నన్నిడ్శి

ఎన్నో ఆశలతో నిన్ను గన్న
పొద్దుగల్ల పొద్దుగ నిన్నే జూశ్న
నాకెంత మంచిగ జరిగిన నీవల్లే
నా యెన్నేలంతా నువ్వే
నా ఎలుగు తీస్కవోయ్
నన్ను మాత్రం శీకట్ల ఇడ్శివెట్టినవ్

# నొప్పి

నువ్వు నాకడుపులున్నపుడు
నీ చిన్ని కాళ్ళతో తన్నినవ్
గప్పుడు పట్టలేనంత
సంతోషంగ ఉండేది
జర తక్లీబ్ గుడ అయ్యేడ్డి
గానీ నా ముందుకచ్చి
నన్ను పట్టించుకోకుంట
తన్నేసి పొయితివి గా నొప్పే
భరించలేకపోతున్నా!





# తప్పు-ఒప్పు

ప్రేమించుడు తప్పుకాదు
ప్రేమను పెంచుకునుడు తప్పుకాదు
ప్రేమగా నవ్వుడు తప్పుకాదు
ప్రేమగా సూసుడు తప్పుకాదు గానీ
నా బత్కున్ నువ్ అనుకున్నొల్లను
ప్రేమ అనే పేరును వాడుకుని
మోసం జేసుడు తప్పు.





# ప్రేమ లేఖ

నువ్ నన్నుజూసి నవ్విన వేళ
నా గుండెల్ల తెల్వని గోల
నీకు సక్కగా సెప్పలేక నా మనస్సు
రాత్తున్న ప్రేమలేఖ

# కట్టి పడేశ్నవ్

నీ అందమైన పెదవులకు అచ్చే
నీ నవ్వుతోటి నన్ను కట్టిపడేశ్నవ్
ఇంకేం మాట్లాడాలే పిల్లా?





# మంచనేడి మన్నును

మంచనేడి మన్నును
ఓళ్ళో మశి శేతులతోటి తాకిండు





# కొందరు ఆనల తడ్తరు

గానీ నేను
వాన సప్పుడుల తడుత్త





# కండ్లు దెరిస్తే ప్రపంచం

కండ్లు దెరిస్తే ప్రపంచం
కండ్లు మూత్తే నల్లటి నక్షత్రం





# నా మీదాలిన శీకటి

నా మీదాలిన శీకటి
శీకటి ఎలుగులు

# శీకటిని కరిగిచ్చి

శీకటిని కరిగిచ్చి
ఎలుగు పాణం పోసుకుంది





# శెట్టునుండి రాలివడ్డ ఆకులెక్క

శెట్టునుండి రాలివడ్డ ఆకులెక్క
నేను ఆనల జారివడ్డ





# శెరువుల నా అంతరంగం

శెరువుల నా అంతరంగం
తాకినా తడువలేను





# పుట్టంగనే కండ్లలీల్లు

పుట్టంగనే కండ్లలీల్లు
సావులో గూడ కండ్లలీల్లు





# యెత్తుల ఎగిరేటి గాలి

యెత్తుల ఎగిరేటి గాలి
మనకన్నా దార్కార్ అంటది





# కీస్‌రాయి సప్పుడుకు

కీస్‌రాయి సప్పుడుకు
నేను మూగబొయిన





# ఆకాశం కింద

ఆకాశం కింద
ఏలాడుతుంది నా ఊరు





# బత్కుదార్ల కొనకు

బత్కుదార్ల కొనకు
దుంకుతుంది

# వేదికసొంటి భూమ్మీద

వేదికసొంటి భూమ్మీద
ఆకాశం ఎలుగు సీకట్లు
ఆళ్ల చిందుల్ని ఆపేస్తయి





# నేను సెరువులవడ్డ

నేను సెరువులవడ్డ
శెరువు నన్ను దెగ్గరదిస్కుంది)
గనీ నేన్ తడ్వలే!





# నా సోచాయించుడు

నా సోచాయించుడు
యుగయుగాల పయణమసొంటిది

# ఆమేశే గంతులల్ల

ఆమేశే గంతులల్ల
మంచుసుక్కలు
శెల్లా శెదురైనై





# భగభగ మండే సూర్యుడు

భగభగ మండే సూర్యుడు
మెల్లంగ కూర్కుతుండు





# ఎలుగత్తుంటే

ఎలుగత్తుంటే
శీకటి అల్లాడిపోతుంది





# నల్లటి నా హృదయంల

నల్లటి నా హృదయంల
తెల్లటి సందమామ





# నీ సొత్తే

ఓ మావ
నీకు తెల్సా
నా మదిల నీ బొమ్మగీసుకున్న
ఒక్క గదిలనే గాదు
నాకున్న నాల్గు గదులల్ల గూడ
నా నాల్గు హృదయ గదులు నీ సొత్తే





# నీ కోపం

ఓ పోరి
ఇప్పటిదాక నాకు నీ ప్రేమ
ఎట్లా బతకాల్నో నేర్పింది
గానీ నీ కోపం ఉన్నది జూడు
గది నన్ను ఇంక నేనెందుకు పాణంతో
ఉన్ననో అనిపించేటట్లు జేత్తుంది





# శెప్పగల్గుతవా

నా జిందగీలో అచ్చినవ్ నువ్
నా కడదాక నా గుండె గూటిలో
ఉండగల్గుతవా?
నీ వాలు కండ్లతో వీలునామా
నాకు ఈ జన్మలో తెల్పగల్గుతవా?





# కండ్లలీల్ల సుడులు

నా కండ్లల్లో ఒక కలలెక్క ఎదురైనవ్
నా పెదువులకు నవ్వులెక్క పరిచయం
అయినవ్ గని గదే కండ్లకు
రెండో ముప్పును దెచ్చినట్లు
కండ్లల్ల లీల్లను గూడ
పరిచయం జేస్తివిగదే!





# నన్ను మన్నించే

నా వెయ్యి ఊహల్లో నిన్నే దాసుకున్న
గని నా వైస్కు మేల్కరాలే
కాదన్కుంటనే నిన్ను ప్రేమిత్తున్న
అద్దన్‌కుంటనే నిన్ను ఎలేస్కుంటున్న
నన్ను మన్నించు

# అంకరబుద్ధి

శిన్నప్పుడు మనం ఆడుకుంట తిరిగేటి
ఎడ్లబండి కాడికెంచి గాలి మోటార్‌దాకా
అన్నీ మారిపోయినయ్ గనీ
ఏ తప్పుజెయ్యనోళ్ళపై నిందలేసుడు
ఆళ్ళను నిందించేడి అంకర బుద్ధి మాత్రం
మనుషులు మార్చుకోలేక పోయిండ్రు

# అస్సలనుకోలే

నా పాణం కాబోయే నువ్
నాలో ఉన్నవని గిపుడే నాకు తెల్సింది
గీ 280 దినాలు ఎట్ల గడుత్తయో అని
నీకోసం ఎదురుజూస్తున్న గానీ
91 రోజులల్లనే నువ్ నా నుండి
నన్ను నువ్ నిన్ను నేను సూస్కోకుంట
గిట్ల దూరమైతమని అస్సలు అనుకోలే

# చిట్టితల్లీ

నువ్ నా బిడ్డవని తెల్వంగనే
నువ్ నాకన్నీ అనుకున్న చిట్టితల్లీ
నీ సంతోషం కోసం మస్తు నాట్యాలు వేశ్న
నీ కాళ్ళుతో నా గుండెల మీద తంతుంటే మస్తు
నొప్పిగుండేది గానీ నీ కాలి మువ్వలు
ఆ బాధను మర్చిపోయేటట్లు చేశ్నయ్
మళ్ళా గిపుడేమో మమ్మల్ని
కానకుంట ఎల్లిపోయినవ్
నువ్ లేకుంటే మేం ఉండలేకపోతున్నం
ఎప్పటికైనా అస్తవని ఎదురుజూస్తున్నం



# నీతోటి ఉండబుద్ధైతుంది

సుడిగుండమసొంటి నీ ప్రేమ నన్ను ముంచేసింది
నీ సూపులు నా గుండెను తాకినయ్
నీ ఎదసడి నన్ను తక్లీబ్ చేసింది
నీ కాళ్ళ గొలుసుల్లోని సప్పుడునై
నీతోటి ఉండబుద్ధైతుంది

# నువ్‌లేని నా జిందగీ ఎట్లుంటదో తెల్సా?

# నేనోళ్ళు?

నావల్ల మంచిసెడ్డలను తెల్సుకుంటరు
నావల్ల మీరు మంచి స్థాయిలో ఉంటరు
నన్ను మస్తుమంది ప్రేమిస్తరు
ఏ కొందరో తిట్టుకుంటరు గానీ
మీరు యాడ్కివోయినా నేను లేకుంట
మీరు అడుగు ముందట వెట్టరు
నేనోళ్ళు?





# ఆనవడంగ ఏడ్శేటి

ఆనవడంగ ఏడ్శేటి
నా కన్నీళ్ళను
ఓళ్ళు గుర్తువడ్తరో

# అసల్ నేనోళ్ళను?

అసలు నేనోళ్లను ఈడున్నేంది?
నేను ఏడికేలచ్చిన?
ఓళ్ళకైనా అడుగుదామంటే
నాతోటైతలేదు
గట్టిగేడుద్దామంటే గొంతత్తలేదు
నా అన్నోళ్ళున్నరంటే తెల్సుకునేటంత
తెల్విలేదు నేనేంజెయ్యాలే? ఏడుండాలే?
పైగా అమ్మాయిని! ఈడ నన్ను ఏవేవో
కొరుకుతున్నయ్
పెద్దగుండేడియేవో నా దగ్గర్కి అచ్చి
ఆసనజూశి శేతిని కర్శిపొయినయ్
ఇంకేవో గొర్కుతున్నయ్
అసల్ నేనోళ్ళను?





# రా అవ్వ

గీ పశోడ్ని ఇడ్శి
యాడ్కివొయినవ్ అవ్వ
నా నీడగూడ నన్నుజూసి ఎక్కిరిస్తుంది
నా రూపుగూడ నాకు కనవడకొచ్చింది
నన్ను శోకంలో ఇడ్శివెట్టివొయినవ్
లోకం నన్నుజూసి నవ్వుతుంది
కొత్త ఎలుగల్లే నా కోసం మ్రరావ్వ?!





# ఏంది పిల్లా గిది?

నాగుండెకేదో కొత్తసప్పుడు
ఎదురైనది ఏందో గిది
అందరికీ మన్ను ప్రేమతో లాగేస్తది
గని నాకు మాత్రం నీ జడతో లాగేసింది





# యాడున్నవోయ్

నీ నీడను తాకి నే పులకించాల
నా పాణమంతా నీ దిక్కే గుంజాల
నీకు మస్తు ముచ్చటజెప్పాల
నా సొంత వయ్యారం నాకు
శత్రువైతాంది మనం ఒక్కటైయ్యే
ఆ క్షణం ఎప్పుడత్తదో
అసలు యాడున్నవ్ ఎట్లున్నవ్?





# ఓ ప్రేమా

ఓ ప్రేమా నీలో నన్నే జూస్తున్నా
ఎంతదూరంలో ఉన్నా నీ
గుండెసప్పుడు ఇంటున్నా
రెప్పమూయని కండ్ల అంచుల్లో
ఉడుకు చెమ్మవైనావా?

# మల్లస్తది

ఓ భగవంతుడా
ప్రతొక్కడికీ ఒక దినమొస్తది
నాగ్గూడ ఒకనాడు ఉండేఉంటది
ఆ దినం కోసమే ఎదురు సూత్తున్నా
ఎందుకంటే ఆనాడు వడ్డ
బాధలన్నీ తీర్చే నా ప్రేమ నాకోసం
మల్లస్తదని

# వాస్తవం

నువ్వోతే గోడలమీద
శీకట్లు ముసిరినయ్
ఉష్కెల నీ అడుగులు శెదిరిపోయినయ్
పొద్దు పొడుస్తున్నది గని ఎలుగు రాలె
గులాబి లెక్క ముడిగిపోయిన నిన్ను
శేరదీచేది ఓళ్ళు?
నువ్వోతే నీతో వోళ్ళుస్తరు?
ఒక్క నీ నీడ తప్పితే!

# యేది శాశ్వతం?

యేది శాశ్వతం గాని మన బత్కు
నీడగూడ చీకట్ల వదిలేస్తుంది
దీపం గూడ ఆరిపోతది
సిమ్మసీకటిలో మనతోటి
నడిశేటోళ్ళు ఎందరు?





# వాస్తవం

నువ్వోతే గోడలమీద
శీకట్లు మురిసినయ్
ఉష్కెల నీ అడుగులు శెదిరిపోయినయ్
పొద్దు పొడుస్తున్నది గని ఎలుగు రాలె
గులాబి లెక్క మురిగిపోయిన నిన్ను
శేరదీచేది ఓళ్ళు?
నువ్వోతే నీతో వోళ్ళస్తరు?
ఒక్క నీ నీడ తప్పితే!

School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 9849547239
Instagram: sew_tswrdc